www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870 Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 08 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శుక్రు వారం 13-06- 2025 | పేజీలు : 8 | వెల : రూ.5.00





2వ పేజీలో...



2వ పేజీలో...

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

**టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం**

**విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం**


**మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ**

**ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**

గాంధీనగర్,జూన్12: మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఇందు లో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయి ర్‌ఇండియా విమానం కూలిపోయిం ది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండి యా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదా న్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపా నీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.

# రేవంత్ త్యాగాలకు సిద్ధపడుతున్నారా..?

హైదరాబాద్, జూన్ 12,: ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో.. వారికి ఏ శాఖలు కేటాయిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక స్పష్టత ఇచ్చారు. ఆయన ఢిల్లీ టూర్లో కూడా ఇదే విషయాలపై మాట్లాడారు. తనను కలిసిన మీడియా ప్రతినిధులతో రేవంత్ రెడ్డి పలు అంశాలను వెల్లడించారు. కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ఏ శాఖల కేటాయిస్తారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానికి రేవంత్ రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు. సుత్తి లేకుండా అసలు విషయాన్నీ వెల్లడించారు. " సీనియర్ మంత్రుల శాఖలో ప్రస్తుతానికి మార్పులు లేవు.. వస్తున్నా వద్ద ఉన్న 11 శాఖలలో కొన్నింటిని కొత్త మంత్రులకు ఇస్తాను. నా వద్ద హోమ్, మున్సిపల్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ వంటి కీలకమైన 11 విభాగాలు ఉన్నాయి.. వాటిలో కొన్నిటిని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురికి ఇస్తాను..



# చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

**15న కలిసేందుకు అపాయింట్‌మెంట్**

అమరావతి,జూన్12 : టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవు డ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు.



# విమానప్రమాదంపై పలువురు దిగ్భ్రాంతి

2వ పేజీలో...

**తీవ్రంగా కలచి వేసిందన్న మమతా బెనర్జీ తదితరులు**

**అహ్మదాబాద్,జూన్12 :** ఎయిర్‌పో ర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాఘవ్ చద్దా, సోనూసూద్, ఖుష్బూతో పాటు- పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను ఎంతగానో కలచి వేస్తోందని పేర్కొంటూ సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా-171 విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం విషాదకరం.



# ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

**52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి**

ఢిల్లీ: దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతుం టే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటా యని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సా యం త్రం ఉరుములు, మెరుపు లతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది

2వ పేజీలో...




# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

**బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా**

కరీంనగర్,జూన్12: స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మారం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరిం త ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్ ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటిం ది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయ లేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలో కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం.

2వ పేజీలో...

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు



గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలో బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలో గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్

**మొదటిపేజీ తరువాయి...**

వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి...**

2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది.సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

# కూతరు కోసం లండన్ బయలేదరిన రూపానీ

గాంధీనగర్,జూన్12 : అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు. ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే

### అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి

ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు- స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

### మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం

అమరావతి,జూన్12 : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# ఎంతో ప్రయాణ చరిత్ర డ్రీమ్‌లైనర్ సొంతం

### సుదూర ప్రయాణాలకు వెళ్లిన అనుభవం

అహ్మదాబాద్,: అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో ప్రయాణికులు, సహాయక సిబ్బందితో కలిపి విమానంలో 242 మంది ఉన్నారు. విమానం కూలిన వెంటనే మంటల్లో చిక్కుకుంది. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఇప్పుడు డ్రీమ్ లైనర్ విమానం ప్రత్యేకతల గురించి చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే, బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాన్ని 2011లో ప్రవేశ పెట్టింది. బోయింగ్ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే పాత విమానాల స్థానంలో బోయింగ్ డ్రీమ్ లైనర్‌ని తీసుకువచ్చింది. ఇది పెద్ద ఎలక్ట్రానిక్ డిమ్మబుల్ విండోలు, మెరుగైన ఏరోడైనమిక్స్ కోసం రేక్డ్ వింగ్‌టిప్స్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. విమానంలో ఫ్రేమ్‌లో సగం కార్బన్ ఫైబర్‌రీన్ఫోర్స్డ్ పాలిమర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీంతో బరువు తక్కువగా ఉండటంతో పాటు-, ఇంధన వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే అంతర్జాతీయంగా పలు విమానయాన సంస్థలు ఇంధన వినియోగం కోసం ఈ డ్రీమ్ లైనర్‌లను తమ ఫ్లీట్ లో చేర్చుకుంటు-న్నాయి. విమానంలో మొత్తం 300 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థం ఉంది. 2-క్లాస్ కాన్ఫిగరేషన్ కలిగి ఉంటుంది. 787-7 డ్రీమ్ లైనర్ ఒకేసారి 13,530 కి.మీ ప్రయాణించగలదు. అందుకునే దీనిని సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వినియోగిస్తుంటారు. ఇంధన సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన 787-8 డ్రీమ్ లైనర్ రెండు ఇంజన్లను కలిగి ఉంటుంది. ఎయిర్ ఇండియా కాకుండా అమెరికన్ ఎయిర్‌లైన్స్, బ్రిటిష్ ఎయిర్‌వేస్, జపాన్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్ మరియు యునై-టె-డ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్యారియర్‌లు ఈ విమానాన్ని కలిగి ఉన్నాయి. 14 సంవత్సరాలలో 787 డ్రీమ్‌లైనర్ ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రయాణికుల గమ్యస్థానాలకు చేర్చింది. విమానయాన చరిత్రలో ఏ ఇతర వైడ్ బాడీ జెట్ కూడా ఈ ఘనత సాధించలేదు. దీని డిజైన్, ఇంధన సామర్థం విమానయాన సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టింది. తేలి-కై-న దీని నిర్మాణం కారణంగా, ఇది పాత విమానాల కన్నా 25 శాతం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటు-ంది. డీమ్ లైనర్ ఫ్యామిలీలో 2000 కంటే ఎక్కువ ఆర్డర్స్ వస్తే, దీనిలో 26 శాతం 787-8 వేరియంట్ విమానాలు ఉన్నాయి.జనవరి 2023 నాటికి 386 యూనిట్లు- డెలివరీ చేయబడ్డాయి.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

## ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



హైదరాబాద్,జూన్12 : తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే-టె-డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరఫున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# విమానప్రమాదంపై పలువురు దిగ్భ్రాంతి

**మొదటిపేజీ తరువాయి...**

బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితులు, వారి కుటుంబాలకు సపోర్ట్ చేయడంపై నే మేము దృష్టి పెట్టాం. అందుకు తగిన విధంగా మేము శ్రమిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ఎమర్జెన్సీ టీమ్ వర్క్ చేస్తోంది. మరింత సమాచారాన్ని త్వరితగతిన అందిస్తుంటాం అని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. ఎయిరిండియా విమాన ప్రమాదం నన్నెంతో కలచివేసిందని అసోం సిఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఎయిరిండియా విమానం కూలిపోయిందనే వార్త నన్నెంతో కలచివేసింది. ఇలాంటి ఘటనలు చోటు- చేసుకున్నప్పుడు బాధను మాటల్లో వర్ణించలేం అని నటి జాన్వీకపూర్ తెలిపారు. ఇదొక హృదయ విదారక ఘటన. ప్రాణాలతో బయటపడిన వారికి సకాలంలో సాయం అందాలని కోరుకుంటున్నా. బాధిత కుటు-ంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఆ కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని నటి దిశాపటానీ తెలిపారు.

# చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

**మొదటిపేజీ తరువాయి...**

చంద్రబాబును కలిసే ప్రక్రియకు పవన్ కళ్యాణ్ సారధ్యం వహించనున్నట్లు- సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఢిల్లీని దారెత్తిస్తున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి...**

. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

# రేవంత్ త్యాగాలకు సిద్ధపడుతున్నారా..?

**మొదటిపేజీ తరువాయి...**

అయితే ఇప్పటికే వారికి శాఖల కేటాయింపు జరిగిందని" రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు.ముఖ్యమంత్రి వద్ద హోమ్ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యాశాఖలు ఉన్నాయి. పని ఒత్తిడి వల్ల ఈ మూడు శాఖలను ఆయన ముగ్గురు మంత్రులకు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అధిష్టానం భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డికి వర్తమానం పంపించి.. హస్తినకు పిలిపించుకుంది. వారితో చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ఫలితంగా శాఖలను వారికి ఇచ్చే విషయంలో అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి దగ్గర ఉన్న 11 శాఖల్లో కీలకమైన మూడింటిని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు ఇస్తారని తెలుస్తోంది.." ముఖ్యమంత్రి దగ్గర 11 శాఖలు ఉన్నాయి. అందులో కీలకమైన శాఖలను ముగ్గురు మంత్రులకు ఇవ్వడానికి అధిష్టానం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇదే పూర్తయితే కనుక ఆ శాఖలకు పూర్తిస్థాయిలో మంత్రులు వస్తారు. ఇప్పటికే ఆ శాఖలలో జరుగుతున్న వ్యవహారాల వల్ల ప్రభుత్వానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. ఆ శాఖలకు మంత్రులు గనుక వస్తే పెద్దగా ఇబ్బంది ఉండదు.. ఆ శాఖలకు గత బడ్జెట్లో ప్రభుత్వం కేటాయింపులు కూడా భారీగానే జరిపింది కాబట్టి.. అభివృద్ధి కార్యక్రమాలు జరపడానికి ఆస్కారం ఉంటుందని" కాంగ్రెస్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే రేవంత్ రెడ్డి తీసుకున్న సంచలన వల్లే ముగ్గురు మంత్రులకు శాఖలు వచ్చాయని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే మలిదశలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో వారికి ఎటువంటి శాఖలు కేటాయిస్తారు.. అందులో ఎంతమంది సీనియర్ నాయకులకు స్థానం కల్పిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది.

# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 12:** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని



తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నెహ్రూనగర్, గాంధీనగర్ లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం, మాట్లాడటం నేర్పించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది నిర్మాణ పనులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి12: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ గ్రామమైన కొఠారిని ఎంపీడీవో అంజత్ పాషా తో కలిసి సందర్శించారు. పైలట్ ప్రాజెక్టులో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కొఠారి గ్రామంలో బేస్మెంట్ లెవెల్, ప్రారంభ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ రత్న బాపు, మండల ప్రత్యేకాధికారి వెంకట్, పంచాయతీ కార్యదర్శులు సతీష్ రావు, వెంకటేష్, స్వప్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**జననినాదం, జైనూర్,జూన్12:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వం అందిస్తుందని అన్ని సౌకర్యాలతో పాటు భోజన వసతి యూనిఫామ్ దుస్తులు కల్పించడం జరుగుతుందని జైనురు తాసిల్దార్ ఆడ బీర్ షావ్ అన్నారు. ఆయన గురువారం పట్నాపూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. నూతన విద్య ప్రారంభం మొదటి రోజు పున ప్రారంభం అయిన సందర్భంగా పాఠశాలకు విద్యార్థులకు మండల తహసీల్దార్ అడ బిర్సావ్ చేతుల మీదుగా విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందరు చదువుకోవాలని ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్,గజానంద్, వంకీల,నందు, సరోజ, ఇంద్రజ, సురేఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 12: జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అధికార యంత్రాంగం సమిష్టిగా కఅషి చేయాలని తెలిపారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ పిల్లల విద్యాభ్యాసం, అభివృద్ధికి ఆటంకమని, శారీరక, మానసిక, సామాజికంగా హాని కలిగిస్తుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, బాలల హక్కులను కాపాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలలో కలిసి రావాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులునేరుగా బ్యాంకు ను సంప్రదించాలి

**బ్యాంక్ మేనేజర్ శైలేష్**

జననినాదం,సిర్పూర్(యు)12: రైతులు రుణాల విషయంలో నేరుగా బ్యాంకుకు వచ్చి సంప్రదించాలని సిర్పూర్ (యు) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శైలేష్ అన్నారు. ఆయన గురువారం బ్యాంకు కు వచ్చిన రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యదళారుల మాయమాటలు విని మోసపోవద్దని రైతులకు కోరారు. కొందరు దళారులు రైతులు రుణాల బకాయి ఉన్నారని తెలుసుకొని ఆడబ్బులు చెల్లించి పర్సెంటేజీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. దళారులు మాకు ఇంత కమిషన్ ఇవ్వాలని రైతులకు మభ్యపెడుతూ మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసిందని ఈ విషయంలో రైతులు జాగ్రత్త పడాలని అన్నారు. రుణాల విషయంలో ఏ సమస్య ఉన్నా నేరుగా



వచ్చి బ్యాంకులో రైతులు తెలుపాలని ఆయన కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## నీటి ఇబ్బందులను తొలగించిన ఎమ్మెల్యే కోవలక్ష్మి




**జననినాదం,జైనూర్,జూన్12:** జైనూర్ మండలంలోని జంగాం గ్రామ సడక్ గుడ కాలనీలో గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు గ్రామస్తులు ఎమ్మెల్యే కొవలక్ష్మి దృష్టికి తీసుకు వెళ్లడంతో దృష్టిలో ఉంచుకుని, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి వెంటనే స్పందించి ప్రజల వినతిని పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్యే నిధుల నుండి నూతన బోర్వెల్ మంజూరు చేసి కాలనీలో బోర్వెల్ పనులు చేపట్టించారు. నూతన బోర్వెల్ వేయించడంతో ప్రజలకు నీటి కష్టాలు తొలిగాయి. నేటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు జంగాం సడక్ గూడ ప్రజలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ.



**జననినాదం,జైనూర్,జూన్12:** ప్రభుత్వ పాఠశాల పున ప్రారంభం సందర్భంగా గురువారం మండలంలోని షేకు గూడ, గారెన్ గూడా ఐటిడిఏ ప్రాథమిక పాఠశాలలను రాసిమెట్ట ఎస్సిఆర్పి ఉయిక శంకర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పరిశీలించి పాఠశాల విద్యార్థుల హాజరు తగ్గకుండా కొత్త విద్యార్థులను చేర్పించాలని ఆయన ఉపాధ్యాయులకు కోరారు. ఆయా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకేజీస్ పాఠశాల విద్యార్థి సైనిక్ పాఠశాలకు ఎంపిక



**జననినాదం,జైనూర్,జూన్12:** జైనూర్ మండల కేంద్రంలోని ఉస్మాన్ కేరళ గ్రామర్ స్కూల్ (ఒకేజీస్ ) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు చదివిన లాకవత్ హర్షవర్ధన్ సైనిక్ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జమీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయానికి తమ పాఠశాల ఎంచుకున్న విద్యా ప్రణాళిక కారణం అని తెలిపారు. ఇప్పటి వరకు మా పాఠశాల నుంచి, నాలుగురు విద్యార్థులు సైనిక్, నాలుగురు విద్యార్థులు నవోదయ, పాఠశాలలకు ఎంపిక అయ్యారని,విద్యార్థుల ఎంపికకు తోడ్పడిన అధ్యావక బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు.తెల్పుతున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా ప్రోత్స హించాలని, నాణ్యమైన విద్య అందే విధంగా చూడాలని ప్రిన్సిపల్ షేక్ జమీల్ కోరారు. విద్యార్థి తల్లి శ్రీదేవి కృతజ్ఞతలు మా బాబుని సైనిక్ పాఠశాల లో సిటు రావడంతో చాలా సంతోషం అని ఎంపికైన విద్యార్థి తల్లి శ్రీదేవిహర్షం వ్యక్తం చేశారు. జైనూర్ ఉస్మాన్ కేరళ స్కూల్ (ఒకేజీస్) పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జమీల్ కు, అధ్యాపక బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి.సాయికుమార్**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 12:** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా 2వ బ్యాచ్ ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ,ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సంవ ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 16వ తేదీ నుండి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9502786438 నంబర్లో, ఆన్లైన్లో %https://shorturl.at/CRzqB% లో సంప్రదించవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మోగిన బడి గంటలు...తెరుచుకున్న పాఠశాలలుబడిబాట పట్టిన విద్యార్థులు పూలతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



పెగడపల్లి (ధర్మపురి):జూన్ 12 : వేసవి సెలవులు బుధవారంతో ముగియుడంతో జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో గురువారం పాఠశాలలు తెరచుకొని, బడి గంటలు మ్రోగాయి. విద్యార్థిని విద్యార్థులు బడిబాట పట్టారు. పెగడపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వచ్చిన నూతన విద్యార్థులకు పూలతో ఉపాధ్యాయులు స్వాగతం పలికి మిఠాయిలు పంపిణీ చేసి, విద్యార్థులకు యూనిఫామ్స్, నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, శంకరయ్య, శ్రావణ్ కుమార్, జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజుభార్గవి, రమేష్, అనురాధ, హైమద్ పాల్గొన్నారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి...

### ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి, గోదావరిఖని ఏసీపీ రమేష్పోలీస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



గోదావరిఖని.: గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13 డివిజన్ విటల్ నగర్ లో రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి క్యాంపుకు రామ్ గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరై ఇట్టి మెడికల్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపులో బిపి షుగర్, హెచ్ బి, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిచడం జరిగింది. పరీక్షలు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే పెద్దపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రోహిణి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపును అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమేష్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, అసిస్టెంట్ శివ, విఠల్ నగర్ ప్రాంత ప్రజాప్రతినిధులు చుక్కల శ్రీనివాస్ కుక్కట్ల ఓదెలు, మల్లయ్య, రవి, రామ్ కుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 12:** విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల- జూనియర్ కళాశాల భవనాలను డి.సి.పి.ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్ రావు, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా అన్ని పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్.ఎస్.డి.ఎఫ్.నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల- జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన అనుభవజ్ఞులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు / అధ్యాపకులతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా,మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదాలు సహజమని, చెడు జరిగినప్పుడు మాత్రమే ప్రచారం చేయడం కాకుండా మంచి విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని, విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించాలని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేది, భవిష్యత్కు ఉపయోగపడేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం 2047 రైసింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, ప్రస్తుత అంగన్వాడీ పిల్లలు 2047 నాటికి వర్క్ ఫోర్స్గా ఎదుగుతారని, వారి అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా జూనియర్ కళాశాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యను పెంపొందించి వార్షిక పరీక్షలలో ఉన్నతమైన ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళాశాల ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పాఠశాలలు ప్రారంభమైనందున తొలి రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ లక్షెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలు రాబోయే తరాలకు శాశ్వత చిరునామాగా నిలిచిపోతాయని, ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులతో సమానంగా గురువులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. విద్యార్థులు తమ ఇండ్లలో కంటే ఎక్కువ కాలం పాఠశాలలో గడుపుతారని, విద్యార్థుల జీవితాలపై ఉపాధ్యాయుల ప్రభావంఅధికంగా ఉంటుందని, వారిని సన్మార్గంలో తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులుగా అందించాలని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కావడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అనేది పునాది వంటిదని, ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాల వంటివని, ఇక్కడ చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు విలువలు బోధించబడతాయని, సమాజ సేవ అలవడుతుందని అన్నారు. ప్రపంచంలోనే యువత అధిక మొత్తంలో ఉన్న దేశం మనదేనని, సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా ఎదుగుతామని అన్నారు. అతి తక్కువ కాలంలో పనులు చేపట్టి పూర్తి చేసిన మహా ప్రస్థానం, దావ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనతో పాటు ఈ భవన నిర్మాణం నిలిచిపోతుందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలనే







## అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ముప్పిడి రవీందర్ రెడ్డి



గోదావరిఖని:ఆర్.జి. 1 ఏరియాకు నూతన అధికార ప్రతినిధిగా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి గురువారం నాడుపదవి బాధ్యతలు చేపట్టటం జరిగింది. ఈ సందర్భంగా వారిని పర్సనల్ విభాగం అధికారులు, స్టాఫ్ ఘనంగా శాలువాతో సన్మానించటం జరిగింది. పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీంధర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి లోనే కీలకమైన రామగుండం ఏరియా-1 అధికార ప్రతినిధిగా భాద్యతలు చేపట్టటం గొప్ప అవకాశం అని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం మరియు పర్సనల్ విభాగం సంబందించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరిత గతిన పనులను వేగవతంగా పూర్తి చేసేలా ప్రణాలికలు చేయటం జరుగుతుందని అన్నారు. అందరు కలిసికట్టుగా యూనిటిగా అంకితభావంతో విధులను నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా బదిలీపై వచ్చిన నాగుల వేణు, డిప్యూటి పర్సనల్ మేనేజర్ మరియు ఎం.డి.ఫిరోజ్ ఖాన్ సీనియర్ పిఒ గార్లు కుడా పర్సనల్ డిపార్ట్ మెంట్ లో పదవి భాద్యతలు చేపట్టటం జరిగింది. వారిని కుడా పర్సనల్ విభాగం అధికారులు, స్టాఫ్ ఘనంగా శాలువాతో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమములో సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, డిప్యూటి సుపర్డేంట్ వూట్ల దేవా చారి,జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరి రాజు, క్లరికల్ స్టాఫ్ నాగేశ్వర చారి, అన్వేష్, సంతోష్, శ్రీనివాస్, దివ్యా రెడ్డి మరియు పర్సనల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం ప్రభుత్వ పాఠశాల

## ఎంఈఓ విజయ్ కుమార్



కమాన్ పూర్ జూన్ 12: విద్యార్థులకు వరం ప్రభుత్వ పాఠశాలలో అని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయకుమార్ అన్నారు. గురువారం మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధి ఎం పి పి ఎస్ రాజాపూర్ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ ఎల్ కేజీ మరియు యూకేజీ నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఇందులో భాగంగా రాజాపూర్ పాఠశాలను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు మరియు మధ్యాహ్న భోజనం వారానికి మూడు రోజులు గుడ్లతో అందించడం జరుగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎంపీపీ ఎస్ రాజాపూర్ పాఠశాలలో 100% గురుకుల సీట్లు సాధించడం అలాగే విద్యా సంవత్సరం గాను పెద్దపల్లి జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషన్ లీటర్స్ అండ్ న్యూమరాలసి విభాగంలో ఛాంపియన్గా నిలవడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అవునూరి లలిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రాజమౌళి గౌడ్ ఉపాధ్యాయులు మమత సమత విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం,జూన్ 12:ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని, కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాథపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనధికారికంగా విత్తనాలు,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

## -మంథని ఏడిఏ ఎన్ అంజని

మంథని ప్రతినిధి, జూన్ 12: డీలర్లు అనధికారికంగా విత్తనాలు మరియు ఎరువులు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఏడిఏ ఎన్ అంజనిడీలర్లకి ఆదేశాలు జారీ చేశారు.టాస్క్ ఫోర్స్ లో భాగంగా గురువారం మంథని మండలంలో నకిలీ విత్తనాలని అరికట్టాలని మంథని ఏడిఏ అంజని, మండల వ్యవసాయ అధికారి దాసరి నవ్య, మంథని ఎస్సై రమేష్ లు కలసి డీలర్ షాప్స్ లో తనిఖీలను నిర్వహించారు. ఎవరైనా డీలర్లు రైతులకి కొనుగోలు చేసిన విత్తనాల కి రసీదు ఇవ్వనిచో చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో విడిగా సంచులలో విత్తనాలు విక్రయించినట్టు సమాచారం తెలిస్తే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకు రావాలని సూచించారు.



## ఉచిత కంటి ఆపరేషన్లు

కరీంనగర్ జూన్ 12: నేత్ర వైద్యశాల రేకుర్తి సౌజన్యంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం బొమ్మకల్ డివిజన్ కు చెందిన ఎడెల్లి హనుమయ్య , గన్ను భారతి, గుంటూరు పల్లె కు చెందిన మాదాసు లస్మమ్మ, బొమ్మకల్ లోని కృష్ణ నగర్ కు చెందిన తోడేంగల ఐలయ్య తోడేంగల లక్ష్మి లకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారు. చింతల కిషన్ మాట్లాడుతూ... ఈరోజు వరకు 163 మంది కి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది అని అన్నారు. ఇందుకు సహకరించిన ఆసుపత్రి డాక్టర్లకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్ తదితరులున్నారు.



# ఆదిలాబాద్ జిల్లాలో ఘోరం

## పిడుగుపడి ఆరుగురు దుర్మరణం

ఆదిలాబాద్, జూన్ 12:ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు తీవ్రవిషాదాన్ని నింపాయి. రెండు రోజులుగా కురుస్తున్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది గాయపడ్డారు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు పిడుగుపాటుకు గురికావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో మొక్కజన్న విత్తనాలు వేస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలతో కలిసి మొత్తం 14 మంది పొలంలో ఉండగా, ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. వర్షం నుంచి తలదాచుకునేందుకు సమీపంలోని ఒక తాత్కాలిక గుడిసెలోకి వారు వెళ్లారు. అదే సమయంలో ఆ గుడిసెపై పిడుగు పడటంతో పెందూర్ మాదర్రావు (45), సంజన (22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45)అక్కడికక్కడే మఅతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మందిని వెంటనే సమీపంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బేల మండలంలోనూ మరో ప్రమాదం సంభవించింది. మండలంలోని వేర్వేరు గ్రామాల్లో



పిడుగుపాటుకు ఇద్దరు మహిళా రైతులు మఅతి చెందారు. సాంగిడి గ్రామంలో పొలం పనుల్లో ఉన్న నందిని (30) అనే మహిళపై పిడుగు పడటంతో ఆమె అక్కడికక్కడే మఅతి చెందింది. అలాగే, సోన్ఖాస్లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత (35) కూడా పిడుగుపాటుకు గురై ప్రాణాలు విడిచింది. ఉదయం పొలం పనులకు వెళ్లిన వారు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.అకాల వర్షాలు, పిడుగుపాట్ల ఘటనలతో జిల్లా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు



హైదరాబాద్, జూన్ 12,: ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవల హైదరాబాదులో హైడ్రా కు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు. ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు..” వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్లు మా కాలనీలలో నిల్వ ఉ ంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని” ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉ న్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ఫ్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై అవగాహన ర్యాలీ

కరీంనగర్ జూన్ 12: ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించామని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి. యం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడికి పంపాల్సిన పిల్లలను పనిలో పెట్టు కుంటే కఠిన చర్యలుంటాయని, హొటల్లలో,మెకానిక్ షెడ్ లలో, ఇటుక బట్టీలలో, బార్ లలో, రెస్టారెంట్ లలో,స్టోన్ క్రషర్లలో, గ్రానైట్ క్వారీ.. తదితర వంటి సంస్థల్లో 18 సంవత్సరాల లోపు బాల బాలికలను పని లో పెట్టుకోకూడదని, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు పిల్లలు కొన్ని ప్రమాదకరమైన ప్రదేశాల్లో పని చేయకూడదని, కౌమార దశ కార్మిక నిషేద నియంత్రణ చట్టం-2016 ఉల్లంగిస్తే 25 వేల రూపాయల చొప్పున సంస్థల యజమానులకు జరిమానా, జైలు శిక్షవిదించేలా చట్టం పొందు పరచారని తెలియపరచారు. జిల్లాలో ఎక్కడైన బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 9490881098 కు సమాచారం అందించాలని తెలియజేయడమైనది. బాల కార్మిక రహిత దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా జిల్లా లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాను బాల కార్మికుల రహిత జిల్లాగా మలచే దిశగా కీలక చర్యలకై జిల్లా కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరణ మరియు వారి సూచనలతో పట్టణ ఐ సి బి ఎస్ ప్రాజెక్టు పరిదిలో పలు విభాగల సంయుక్త సమన్వయంతో “బాల కార్మిక రహిత దినోత్సవం” కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో బాగంగా “నో చైల్డ్ లేబర్ ఏరియా%-% బాల కార్మికులకు స్థానం లేదు” అనే పోస్టర్-స్టిక్కర్ జిల్లా వ్యాప్తంగా అన్ని దుకాణాలు, కార్యాలయాలు, పరిశ్రమలు తదితర సంస్థల్లో ఈ స్టిక్కర్లను అంటించి ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ముఖ్యంగా కార్మికుల అడ్డాల వద్ద పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ కరీంనగర్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో సంకల్పించడమైనది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి శ్రీమతి. యం. సరస్వతి,శ్రీమతి.సబిత సి.డి.పి.ఓ-ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు(అర్బన్), శ్రీమతి ధనలక్ష్మి సి డబ్ల్యు సి-చైర్ పర్సన్,మెంబర్ కలింగ శేఖర్, డి.సి.పి.ఓ-పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సంపత్, ఐసిపియస్,చైల్డ్ లైన్ సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## పేద వాడి ఇంటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ లక్ష్యం

### రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

ములుగు ప్రతినిధి : పేద వాడి ఇంటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెము మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.అనంతరం ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలతో పాటు యూనిఫాంలు అందించారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో వెయ్యి ఇండ్లు కూడా ఇవ్వలేదని మా ప్రభుత్వం పేదవారికి ఇండ్లు మంజూరి చేసి వారి కలను నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం వాళ్ళు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు.పేదవాడి ఇంటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మంత్రి అన్నారు.ఇప్పటి వరకు నియోజక వర్గంలో 5 వేల ఇండ్లు మంజూరి చేశామని విడతల వారిగా ఇండ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరి చేస్తామని వారి కలను నెరవేరుస్తామని మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 20



వేల కోట్ల రూపాయల తో నాలుగున్నర లక్షల ఇండ్లను విడతల వారిగా నిర్మాణం చేపడుతున్నామని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం ఏటూరునాగారం మండలకేంద్రంలో నూతనముగా 7 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న బస్ డిపో పనులకి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి.ఓ చిత్ర మిశ్రా,ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు,మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



నర్సంపేట జూన్ 12 విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి స్థానిక నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలు స్వాగతం పలికారు. అమెరికా పర్యటనలో భాగంగా (డల్లాస్) లోని రజతోత్సవ సభనూ విజయవం తగా ముగించుకొనివచ్చినందుకు శాలువతో సత్కారించి పూల బొకే అందించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోత్ సారంగపని,కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,మాజీఉపసర్పంచ్ గుగు లోత్ సురేందర్ నాయక్, జాటోత్ తిరుపతి,నూరయ్య, మోహనరావు, సారయ్య, రామారావు,బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

### డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం..

కమాన్ పూర్ జూన్ 12: వసుంధర విజ్ఞాన వికాసమండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి హైదరాబాదులో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిలు ఏనుగు నరసింహారెడ్డి.. కోట్ల వెంకటేశ్వర రెడ్డి.. వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ రెడ్డి వైద్యుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు . కాగా దేవి లక్ష్మీ నరసయ్య 1992 నుండి ఇప్పటివరకు 69 సార్లు రక్తదానం చేశారు. పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ వృక్షమిత్ర అవార్డు గెలుచుకున్నారు... యోగ వాలంటీర్ గా సేవలందించారు.. జెసిఐ ట్రైనర్గా ప్రెసిడెంట్గా వివిధ చాప్టర్లను నెలకొల్పి దాదాపు వేలాదిమంది విద్యార్థులకు మోటివేషన్ తరగతులు ఇప్పించాడు.. మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరిగింది.. వేసవిలో చలివేంద్రాలు.. శిక్షణ శిబిరాలు.. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రాక్ షూట్లు షూస్ ప్రైజ్ మనీ అందజేసేవారు.. తన జీవితంలో నుంచి 15% ఖర్చు పెట్టే పేదవారికి ఖర్చుపెట్టి. తెలంగాణ ఉ ద్యమంలో విద్యార్థులంతా ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ కోసం తన పోలీసు ఉద్యోగానికి స్వచ్ఛందంగా పదవి విరమణచేసి తెలంగాణ సాధించేవరకు పోరాటం చేయడం జరిగింది...



## సహకరించిన వారందరికీ ధన్యవాదాలు


### వి వి వి మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు. మధు ధర్మ రెడ్డి.



కమాన్ పూర్ ప్రజా క్రాంతి జూన్ 12. వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో వేము నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ
గత 32 సంవత్సరాలుగా నేను చేస్తున్న సామాజిక సేవకు తోడు గత కొంతకాలంగా నిర్వహిస్తున్న ఆవార్డుల వేడుకకు హాజరైన మిత్రులందరికీ ధన్యవాదాలు అన్నారు. సంస్థ కార్యవర్గం అంతా గోదావరిఖనికి చెందినవారు కావడం వల్ల హైదరాబాద్లో ప్రతి ఒక్క పనిని తాను భుజాలపై వేసుకుని చేయాల్సి వచ్చింది అన్నారు. దానివల్ల చాలామంది అతిథులను మళ్లీ మళ్లీ కలవలేకపోయాను. దాని వల్ల చాలామంది హాజరుకాకపోవడం కొంత లోటుగా అనిపించింది. దీనికి ఇక సభ వేదిక మీద కొంత ఇబ్బంది కూడా జరిగింది. . దీంతో కొంత లోపం కనిపించింది. 33 వార్షికోత్సవం చేస్తానా చేయనా అని ఇప్పుడే చెప్పలేను కానీ, చేస్తే ఈ లోపాల సవరించుకుంటాను. దాదాపు పూర్తిగా ప్రక్షాళన చేశాకే కార్యక్రమాన్ని నిర్వహిస్తాను. ఏది ఏమైనా ఎక్కడెక్కడినుండో వచ్చి ఇబ్బందులు ఉన్నా.. సహకరించినందుకు నాకు సహకరించిన మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు, అని మధు ధర్మారెడ్డి అన్నారు. సహకరించని మిత్రులకు మరీ మరీ ధన్యవదాలు.......అందరూ క్షేమంగా ఇండ్లకు చేరారని భావిస్తున్నాను అని అన్నారు.

## క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జూన్ 12: మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్లో పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గురువారం నిర్వహించిన సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉ ద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ, 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేర్పరితనం ఉంటేనే రాణింపు !

తిరుమల,జూన్12: జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవ చ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉ పాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.



## హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే

# ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !





సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి **చూపుతున్నారు.**

**లక్నవరం సరస్సు..:** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.



**డిండి..:** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు. **కొండపోచమ్మ:** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు. **అనంతగిరి:** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..:** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. వక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు..



సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది.

సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..:** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి–భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

**శ్రీరాం సాగర్..:** హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.**శ్రీశైలం..:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు.



కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..:** నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.**సిటీ చుట్టూ థీమ్‌లు..:** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.**అబ్బురపరిచే పార్కులు..:** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.


# రమణీయం..చారిత్రక దృశ్యకావ్యం

**చారిత్రక సంపదకు, ప్రకృతి సోయగాలకు నెలవు నాగార్జున కొండ**


**నాటి చరిత్రకు ప్రతిరూపం అనుపు**

**వేసవి సెలవుల్లో వినోదం.. విజ్ఞానదాయకం**

విజయపురిసౌత్: విద్యార్థులకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాలకు అతి సమీపంలో ఉన్న నాగార్జున సాగర్‌ను కుటుంబ సమేతంగా వేసవి సెలవుల్లో చూడాల్సిందే. సాగర్ పర్యాటకులకు స్వర్గధామంగా నిలుస్తుంది. చారిత్రాత్మకమైన ప్రాంతమే కాకుండా సాంకేతిక పరంగా సాగర్ ప్రాజెక్టు సందర్శన ఎంతో విజ్ఞానదాయకంగా నిలుస్తోంది. కృష్ణా జలాశయంలో లాంచీ ప్రయాణం ఆహ్లాదకరం. లాంచీలో ప్రయాణించి జలాశయం మధ్యన ఎనలేని ప్రశస్తి ఉన్న నాగార్జునకొండ మ్యూజియం సందర్శించాల్సిందే. ప్రపంచంలోనే మానవ నిర్మిత ఐలాండ్ మ్యూజియంలలో నాగార్జునకొండ రెండవది. ఆచార్య నాగార్జునుని విశ్వవిద్యాలయం ఇక్కడ ఉంది. బుద్ధదంత ధామమయమైన మహాస్థూపం, విశాలమైన వివిధ భిక్షువిహారాలు ఉన్నాయి. వీటన్నింటితో ఇక్ష్వాకుల రాజధానిగా విలసిల్లిన విజయపురి ప్రాంతం సాగర్‌లో ముంపునకు గురి కాకుండా కేంద్ర పురావస్తు శాఖ వారు అక్కడ విశేష సామగ్రిని పరిరక్షించి, నేడు నాగార్జున కొండలో ప్రదర్శిస్తున్నారు. హారతీ దేవాలయం:విశ్వవిద్యాలయానికి కొద్దిదూరంలో హారతీ దేవాలయం దాని దిగువన చతురస్రాకారంలో ఒకపెద్ద సరస్సు ఉంది. దీనికి నలువైపుల మెట్లతో ఒడ్డు ప్రాంతాలున్నాయి. హారతీ దేవా లయంలో ప్రవేశానికి ముందు ఈ సరస్సులో స్నానమాచరించేవారు. **నాగార్జున కొండకు ఇలా చేరుకోవాలి..** : నాగార్జునకొండకు వెళ్లాలంటే విజయపురిసౌత్‌లోని లాంచీస్టేషన్ నుంచి 14కి.మీ. దూరం కృష్ణానదిలో ప్రయాణం చేయాలి.



కొండకు చేరుకునేందుకు లాంచీలో 45 నిమిషాల సమయం పడుతుంది. నాగార్జునకొండ ప్రపంచంలోనే రెండవ ఐలాండ్ మ్యూజియం. నాగార్జున సాగర్ పరిధిలోని విజయపురిసౌత్‌లో లాంచీస్టేషన్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు లాంచీలు పర్యాటకులకు అందుబాటులో ఉంటాయి. పెద్దలకు లాంచీ టిక్కెట్టు ధర రూ.200, మ్యూజియం, మాన్యుమెంట్ సందర్శనకు రూ.30, 6 నుంచి 12 సంవత్సరాల చిన్నారులకు లాంచీకు రూ.150, మ్యూజియం సందర్శనకు 14 సంవత్సరాలలోపు చిన్నారులకు ఉచితం. గ్రూపుగా వచ్చే విద్యార్థులకు లాంచీటిక్కెట్‌పై 20 శాతం రాయితీని పర్యాటకశాఖ ఇస్తుంది. ఇతర వివరాలకు లాంచీస్టేషన్ ఫోన్ 9705188311 నెంబర్‌ను సంప్రదించవచ్చు. **మహా చైత్యం :** ఇది బుద్ధ దాతువుపై కట్టిన అందాల చైత్యం. ఈస్థూపం నుంచి తవ్వి తీసిన ధాతువును ప్రస్తుతం బుద్ధుడు మొదటి ప్రసంగం చేసిన సారనాథ్‌లో ఉంచి, పూజిస్తున్నారు. ఇది శారీరక స్థూపాల జాతికి చెందినది. దీని అంతర్భాగంలో బుద్ధభగవానుని అస్థికలు అమర్చబడ్డాయి. ఇది ప్రాచీన శిల్ప నిర్మాణ ప్రావీణ్యానికి నిదర్శనం. చక్రము దాని ఆకులను ఇటుక గోడల్లా నిర్మించి



ఆకుల మధ్య ఖాళీ స్థలాన్ని మట్టితో కప్పి స్థూపాకారాన్ని తయారు చేసి ఉపరితలాన్ని చుట్టుపక్కల పాలరాతి పలుకలతో కప్పి అర్థగోళాకారంగా అందంగా నిర్మించారు.

ప్రాచీన విశ్వవిద్యాలయం: ఈ విశ్వవిద్యాలయం శిథిల అవశేషాలు నాగార్జునకొండ లోయలో ఏవిధంగా ఉండేవో అదే విధంగా ఆ ఇటుకలతోనే అనుపు వద్ద అమర్చారు. కృష్ణానది తీరాన విశాలమైన విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం నెలకొని ఉండేది. ఇది ప్రాచీన కాలపు గురుకులమై గురుశిష్య నివాసాలు ఒకేదగ్గరుండి సకల శాస్త్ర విజ్ఞాన కేంద్రమై, ప్రపంచఖ్యాతి గాంచింది. **ఎత్తిపోతల సోయగం:** సాగర్‌కు 15 కి.మీ. దూరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో చంద్రవంక నదిపై సహజ సిద్ధంగా ఏర్పడిన జలపాతం. ఇది 70 అడుగుల పైనుంచి జాలువారే జలపాతం. పర్యాటకుల మనస్సును ఇట్టే ఆకర్షిస్తుంది. పూర్వకాలంలో యతులు తపస్సు చేసుకునే ప్రాంతం కావటంతో ఎత్తిపోతల అనే పేరు వచ్చింది. పెద్దలకు రూ.30 పిల్లలకు రూ.20 ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. సాగర్‌నుంచి ముగ్గురు నలుగురు కలిసి ఆటో మాట్లాడుకోని వెళ్లాలి.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ**



**కరీంనగర్,,:** అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

# గోదావరి జలాలు ఆంధ్రకు తరలించడానికే రేవంత్ రెడ్డి కుట్ర

నర్సంపేట జూన్ 12 రాష్ట్రంలో జరుగుతున్న జల దోపిడి పైన రాష్ట్ర ప్రజలు, రైతంగం చైతన్యం కావాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు నిచ్చారు.అమెరికా పర్యటన అనంతరం నర్సంపేకు చేరుకున్న పెద్ది పార్టీ ముఖ్య నేతలతో అంతర్గత సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. పార్టీ నేతలతో సుధీర్ఘంగా చర్చించిన పెద్ది పార్టీ నేతలకు పలు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. రేవంత్ గురువు చంద్రబాబు కోసంకాళేశ్వరం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించాడు.రెండు సంవత్సరాల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా వినియోగించకుండా రైతుల పొలాలను ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎండపెడుతుందని ప్రశ్నినిచ్చినట్లు తెలిసింది.ఆంధ్రాలో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు కోసంమే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడం లేదన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి తెలంగాణలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే దేవాదుల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు రామప్ప పాకాల రంగాయా చెరువు లాంటి ప్రధాన ప్రాజెక్టులను ఎండబెట్టే కుట్ర జరుగుతుందని,తెలంగాణలో గోదావరి నది పైన నిర్మించిన ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటిని తరలించే కుట్రకు తెరలేపిన గురు శిష్యుల నిర్వాకం ద్వారా గోదావరి జలాల పైన తెలంగాణ నీటి వాటా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.నిన్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను గోష్ కమిషన్ ముందు పిలిపించి రాక్షసానందం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజలకు దూరంగా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శలుచేసినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం లేదని,కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారన్నారు. గ్రామాలలో,పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని,ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని పార్టీ నేతలకు భరోసా ఇచ్చినట్లు సమాచారం.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోతను నిలువరించండి..!

**టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ దోపిడీని అరికట్టండి**
**విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించండి**
**ప్రతి పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించాలి**
**మే నెలలో టీచర్ల చే విస్తృత ప్రచారం..**
**కానీ వారికి జీతాలు నిల్..**
**విద్యాశాఖ అధికారినికి మెమోరెడం సమర్పించిన సామాజిక సేవకులు కర్నె బాబురావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్:12: మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల దోపిడిని అరికట్టి, తల్లిదండ్రులకు విద్యా ర్థులకు న్యాయం చేయాలని, సామాజిక సేవకులుకర్నేబాబురావు గురువారం మండల విద్యాశాఖ అధికారినికి స్వర్ణ జ్యోతి కి మెమోరెడం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సబ్ డివిజన్ లోకాయ కష్టం చేసే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వలభవిష్యత్తును అందించేందుకు ప్రైవేటు పాఠశాలను ఆశ్రయిస్తే అక్కడ చదువుకునే రోజులు పోయి చదువు"కొనే"రోజులువచ్చాయన్నారు. బడి తలుపులు తీస్తున్న వేళ తల్లిదండ్రుల్లో ఫీజుల టెన్షన్ మొదలైం,ప్రైవేటు స్కూళ్ళు, కార్పొరేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు, ఫీజులు చూస్తుంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఓ వైపు ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజుల మోతతో వ్యవహరించడంతో పాటు,అడ్డదిడ్డంగాఫీజులుపెంచేస్తూ.. ఇష్టారాజ్యంగా పీజులను వసూళ్లు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు. ఈ విషయం పై పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్నపాపానాపోలేదన్నారు. తోక పేర్లతో నిర్వహిస్తున్న పాఠశాలలలో పీజీల దోపిడీ యదేచ్ఛగా సాగుతున్నడంటం తో పాటు ఆ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాం పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయన్నారు. దీంతో తల్లిదండ్రులపై చదువుల భారం కొనసాగి చదువుకునే రోజులు పోయి చదువు కొనే రోజులు వచ్చాయన్నారు. ఎల్‌కేజీ నుంచే ఫీజుల బాదుడు భారీగా ఉంటుండడంతో తల్లిదండ్రులు ఏం చేయాలోతెలియకసతమతమవుతు,బడితలుపులుతెరిచేసమయానికి పిల్లలు చదువు కోసం వేలల్లో, లక్షల్లో సొమ్ములు చూసుకోవాల్సి పరిస్థితి దాపురించిం దన్నారు. కనీసం ఫీజులు వాయిదా రూపంలో చెల్లించడానికి కూడా ససేమిరా అంటుంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని,. ఒక పేరున్న ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలంటే ఆరు నుంచి పదో తరగతి వరకు తరగతిని బట్టి ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి 80 వేల వరకు ఫీజుల రూపంలో అవుతుందని, దీనికి ట్రాన్స్‌పోర్టు ఫీజు అదనం గా ఉందన్నారు. ఖరీదైన పీజులకు తోడు తమ పాఠశాలలోనే స్కూల్ బుక్స్ యూనిఫామ్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచుతున్నారని, పిల్లవాడికి అంత ఖరీదైనబుక్స్ఏముంటాయనిప్రశ్నించారు. ప్రతి సంవత్సరం ఇలా ఫీజులుఇష్టారాజ్యంగాపెంచుకొంటూ పోతే ఎలా చదివించుకోవాలని ఓ మధ్య తరగతి కుటుంబం ఆవేదన చెందుతోందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న చదువుల భారం తగ్గించేందుకు గత ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసి పేరెంట్స్ కమిటీ సభ్యులతోచర్చించిఆరోగ్యకరమైన, హర్షనీయమైన ఫీజుల విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే సఫలం కాలేదన్నారు. ప్రైవేటు స్కూల్స్ యజమాన్యాలు ప్రభుత్వ చర్యలు అమలు చేయనీయలేదని, పేరెంట్స్ కూడా ప్రైవేటు స్కూల్స్ మాయలో పడిపోతున్నారని,ఇంగ్లీషు మీడియం పేరుతో సరైన విద్యార్హతలు లేని ట్యూటర్లతో బోధన చేస్తున్నప్పటికీ అక్కడ ఏదో చెప్పేస్తారు అనే అపోహతో అధిక ఫీజులు చెల్లించి మరీ ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో చేర్పించి అప్పులు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక పీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి అందరికీ ఆమోద యోగ్యమైన ఫీజులునిర్ణయించాలనిసూచించారు. అలాగే మే నెలలో కూడా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులను ప్రచారం కోసం వాడుకునే వారు కనీసం ఉపాధ్యాయులకు మే నెల జీతాలు ఎందుకు చెల్లించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికా రులు అధిక పీజులను వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేసే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు.లేనిచో జిల్లా విద్యాశాఖఅధికారులకు,విద్యాశాఖ మంత్రికి సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కొరతమని బాబురావు తెలిపారు.

# ఘనంగా విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 12: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నైన్ పాక ల యందు బడిబాటలో భాగంగా గురువారం నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన పండగ వాతావరణం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహిం%ఎష్ట్రుతీబ%. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ "మనం నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి నిలబడ గలిగే సామర్థ్యమే విద్య" అని విద్య యొక్క ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు బడి ఈడు పిల్లలు పాఠశాలలో విధిగా చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వహించాలని వారికి గుణాత్మకమైన విద్యను అందించి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుష్పగుచ్చాలతో వారు స్వాగతం పలికారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు అందజేశారు ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతి గదులలో ఎల్ఈడి టీవీలను ప్రారంభోత్సవం చేశారు ఈ విద్యా సంవత్సరం నుంచి సాంకేతికతతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ద్వారా విద్యా బోధన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగముతో జరుగుతున్నదని, ఉచితంగా ప్రతి విద్యార్థులకు ఉన్నత విద్యార్హతతో కూడిన సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తూ, ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనము అల్పాహారము అందజేస్తున్నామని, ఆటల వలన విద్యార్థి శరీర ధారుఢ్యం పెంపొందించి మానసికంగా ఉల్లాసవంతుడవుతాడని అట్టి విద్యను కూడా అందిస్తున్నామని, వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త సామల రమేష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘు పతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు విద్యావంతులు తల్లిదండ్రులు ఉపాధ్యా యులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎకరాకు 4 కోట్లు ఇవ్వాల్సిందే

వరంగల్, జూన్ 12, : హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ వద్ద నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి పనులను బుధవారం భూనిర్వాసితులు అడ్డుకున్నారు. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తేనే తమ భూములను రహదారి నిర్మాణానికి ఇస్తామని రైతులు స్పష్టం చేశారు. నష్టపరిహారంపై స్పష్టత వచ్చే వరకు తమ భూముల్లోకి అడుగుపెట్టవద్దంటూ అధికారులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. రైతులు వినకపోవడంతో పోలీసు బందోబస్తు మధ్య పనులు కొనసాగించారు.

పనులు జరుగుతుండగా ఎక్స్‌కవేటర్లకు అడ్డుగా వచ్చిన రైతులను పోలీసులు అదుపులోకి తీసుకుని, అనంతరం వదిలేశారు. కోర్టు నుంచి స్టే ఉన్నప్పటికీ అధికారులు పనులను పట్టించుకోకుండా చేపడుతున్నారని నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు పంటలు పండే సారవంతమైన భూముల మధ్య నుంచి రహదారి వెళ్తుంటే, తమ వ్యవసాయం, జీవనాధారం ఎలా? అని ప్రశ్నించారు. ఎకరాకు రూ.4 కోట్లు చెల్లిస్తేనే తమ భూములిస్తామని, లేదంటే న్యాయపోరాటం చేస్తామని నిర్వాసితులు తేల్చి చెప్పారు.నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ నిర్మిస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే మొత్తం పొడవు సుమారు 405 కిలోమీటర్లు. ప్రస్తుతం నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కాగా.. భవిష్యత్తులో ఆరు లేన్లకు విస్తరించే అవకాశం ఉంది. సుమారు రూ. 14,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, వర్ధా, చంద్రపూర్ జిల్లాల మీదుగా తెలంగాణలోని అసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మీదుగా దాదాపు 306 కి.మీ మేర నిర్మిస్తున్నారు. ఖమ్మం నుంచి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడి వరకు నిర్మిస్తున్నారు.భూసేకరణ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ సాగుతోంది. తెలంగాణలో భూనిర్వాసితులు నష్టపరిహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు రూ. 20 లక్షల నుంచి రూ. 27 లక్షల దాకా నష్టపరిహారం ఇచ్చేందుకు ఔఊంఎ అంగీకరించింది. అయితే హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ వంటి ప్రాంతాల్లో రైతులు ఎకరాకు రూ.4 కోట్లు డిమాండ్ చేస్తూ రైతులు పనులను అడ్డుకుంటున్నారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ పనులు చేపట్టారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు.

# కొడిమ్యాలలో పోచమ్మ బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే



కొడిమ్యాల, మే 12: మండల కేంద్రంలో తూర్పువాడ పడమటి వాడ రెడ్డి సంఘం పోచమ్మ బోనాలు నిర్వహించుకున్నారు. ఈ బోనాల పండుగకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లెసత్యం హాజరయ్యారు. బోనం ఎత్తుకున్నారు. మహిళలు నెత్తిమీద బోనాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్.**



కమాన్ పూర్ జూన్ 12: ఈ వర్షాకాలంలో వ్యాధుల ప్రభు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ అన్నారు. గురువారం మండలంలోని పెంచికల్పేట గ్రామంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి సెంటర్, వైకుంఠధామం, చెత్తాచెదారపు గుంట, వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందిచే ఇంటింటా చెత్త సేకరణ జరిపి క్షక్రియేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చేతను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రవళికను ఆదేశించారు. మంచినీటి ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు నిర్దేశిత ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట ఇన్చార్జి మండల అధికారి ఏ మారుతి, గ్రామ కార్యదర్శి ప్రవళిక ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యుల,సిబ్బంది కొరత తో, మందులు లేక రోగులు అవస్థలు..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**



జమ్మికుంట జూన్ 12: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల పరిస్థితి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అందుబాటులో ఉన్న వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మందులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రులలో వివిధ విభాగాలకు సంబంధించిన వాటిలో వైద్యులు ఉంటే అవసరమైన పరికరాలు లేవని, పరికరాలు ఉంటే వైద్యులు లేరన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వచ్చే నిరుపేద ప్రజలకు ఇక్కడ అనేక చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని, వైద్యం కోసం గోస పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు, ఇబ్బందులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను తొలగించడానికి కృషి చేయాలని, అలాగే వైద్యుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రమారెడ్డి, అప్పం మధు, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, యగ్గని చందు, మోడం రాజు, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, కనుమల్ల లక్ష్మి, కేశపురం శ్రావణి, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేం దర్, శరత్, విజయ్, శివ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

కమాన్ పూర్ జూన్ 12: ప్రైవేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయి అని కమాన్ పూర్ గుండారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలల నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యందు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని "చేంజ్ ఫర్ టీచ్" లో భాగంగా గుండారం పాఠశాల ఎంపికైందని అన్నారు. ఇందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల లో డిజిటల్ స్మార్ట్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఇంకా ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించి అధిక ఫీజులు చెల్లించకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సత్యనారాయణ, మునిష్, సంతోష్, ఉమామహేశ్వరి తన్వీర్ సుల్తానా ,మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.



కమాన్ పూర్ జూన్ 12.: ప్రైవేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయి అని కమాన్ పూర్ గుండారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలల నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యందు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని "చేంజ్ ఫర్ టీచ్" లో భాగంగా గుండారం పాఠశాల ఎంపికైందని అన్నారు. ఇందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల లో డిజిటల్ స్మార్ట్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఇంకా ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించి అధిక ఫీజులు చెల్లించకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సత్యనారాయణ, మునిష్, సంతోష్, ఉమామహేశ్వరి తన్వీర్ సుల్తానా ,మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన..

**- ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయమన్న ఎమ్మెల్యే**

**- ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే**

**- అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే..**

**- పల్లె దవాఖానాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**- అమ్మమాట - అంగన్వాడీ బాట.. ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**- వివిధ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్దిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

జయశంకర్ భూపాలపల్లి జూన్ 12: పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టేకుమట్ల మండల కేంద్రంతో పాటు సుబ్బక్కపల్లి, అంకుషాపూర్, రామకృష్ణాపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రాఘువాపూర్, రామకృష్ణాపూర్(వీ), వెంకట్రావ్పల్లి(బీ), ఎంపేడు, వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఆరెపల్లి, దుబ్యాల, రాఘవరెడ్డిపేట గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ముందుగా ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామమైన టేకుమట్ల లో



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న మాచర్ల సంధ్య - రాజేష్ లకు చెందిన నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వెంకట్రావ్ పల్లి(బీ) గ్రామంలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గరిమిళ్లపల్లి, వెలిశాల గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. సుబ్బక్కపల్లి, పంగిడిపల్లిలో అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పంగిడిపల్లిలో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కూడా మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

జీఎస్సార్...టేకుమట్ల మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంగిడిపల్లి గ్రామంలోని అంగన్వాడి - 2 సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పిల్లలకు ఎమ్మెల్యే ఎగ్ బిర్యానీ ని వడ్డించారు. అంతకుముందు సుబ్బక్కపల్లి గ్రామంలో అమ్మమాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యానీలను ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో అందించను న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించా రు. చిన్నారులకే కాకుండా గర్భిణీలు, బాలింతలకు

## మల్లూర్ నృసింహ స్వామిని దర్శించుకున్న మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్ బృందం



ములుగు ప్రతినిధి : ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు లక్ష్మి నరసింహ స్వామిని గురువారం మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్ భారత ప్రభుత్వం న్యూఢిల్లీ బృందం రాంబాబు గుప్తా,సమీ అశ్రర్ మిశ్రా దర్శించుకొన్నారు.అనంతరం పేసా చట్టం అమలు తీరు పై మండలంలోని వాడగూడెం గ్రామాన్ని సందర్శించి లఘు చిత్రాన్ని చిత్రకరించారు.గ్రామంలో మోడల్ గ్రామ సభ మినరల్ మైన్స్ పై నిర్వహించజడం జరిగిందన్నారు. క్యూబిక్ మీటర్ కు 40 రూపాయలు చొప్పున లక్ష క్యూబిక్ మీటర్ కు 40 లక్షల రూపాయలు గిరిజన కుటుంబాలకు ఎలా అందుతున్నాయన్న విషయాలను చిత్రకరించారు.ఈ కార్యక్రమంలో ఐటీడఏ కార్యాలయం ఎస్డిసి డిటి అనిల్, పేసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్,టిజిఎండిసి డిపివో మేకల కిరణ్ ,పేసా మొబిలైజర్ల సంఘం జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, పూసం కార్తీక్, మడి శోభన్ బాబు, తాటి విజయ్ బాబు, పాయం రమేష్, పూనెం రఘురామ్, పున్నం శ్రవణ్, యాలం శ్రీను, 25 గ్రామ పంచాయతీ ల మొబిలైజర్లు పాల్గొన్నారు.

## డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

అహ్మదాబాద్,జూన్1 : గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ - టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

# సెలవులకు టాట...బడులకు బాట



తాండూర్ : తాండూర్ మండల్ లోని చంద్రపల్లి పాఠశాల గురువారం ప్రారంభంఅయ్యింది.విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,దుస్తులు,బ్యాగులు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపడం అభినందనీయమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హెడ్‌మాస్టర్, టీచర్లు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా భోధన చేస్తున్నామని తెలిపారు. మెరుగైన వసతులు కల్పించడంతో పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని అన్నారు.అనంతరం పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ మాట్లాడుతూ ఇన్నాళ్లు ఆట పాటలు, తాత, అమ్మమ్మ, నానమ్మలతో హాయిగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు. వేసవి సెలవుల తర్వాత పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు అడుగులు వేస్తున్నారు. అడుగిడుతున్న కొత్త విద్యా సంవత్సరంలో ఎప్పటిలాగే అన్ని పాఠశాలలు పున:ప్రారంభం. బోసిపోయిన బడి గోడలు కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది.

**విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ**
**తొలి రోజున విద్యార్థులకు ఘన స్వాగతం**
**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ**



అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు.దీంతో విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా గురువారం నుంచి చదువుల ప్రపంచంలోకిఅడుగుపెట్టనున్నారు అన్నారు. సెలవుల్లో ఆటపాటలు..బంధుమిత్రుల ఇళ్లలో కాలక్షేపం చేసిన బాలబాలికలు నేటి నుండి మళ్లీ బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తు ప్రైవేటు పాఠశాలల ఆర్భాటపు ప్రచారాలకు ధీటుగా ఇంటింటికి తిరుగుతు తల్లిదండ్రులను కలిసి పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాల్సిందిగా ప్రచారం సాగించారు అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దర్ శ్రీనివాస్,ఆర్ ఐ పద్మజా,పిల్లల తల్లిదండ్రులు చంద్రకళ,వనిత, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పబ్‌లో హంగామా..నటి కల్పికపై కేసు నమోదు



హైదరాబాద్,జూన్12 : ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో బంగారు పతకాలు



కరీంనగర్ జూన్ 12: )స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చుని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారు పలు విషయాల పట్ల పట్టు సాధించగలుగుతారని మరియు సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసం స్థలో విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నామని విధిగా వారు వాటిలో పాల్గొంటూ ఘనవిజయాలను నమోదు చేస్తున్నారని అన్నారు. ఇటీవలకాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునాతన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టం

## హైదరాబాద్ మలక్ పేట, యశోదా ఆసుపత్రిలో ఒకేసారి రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స




ఖమ్మం : జూన్ 12: హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాందీ పలికిందని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ కు చెందిన డా,, కృష్ణ సుబ్రహ్మణ్యం అన్నారు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఏనుకూర్ ప్రాంతానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ (ఓ ఏ), రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ ఏ) లతో బాధపడుతోంది. చాలాకాలంగా ఆమెకు అడుగు తీసి అడుగు వేయడం కూడా కష్టతరమైపోయింది. కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది. నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్యబృందం ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ నరికొత్త జీవితాన్ని ప్రసాదించిందని అన్నారు.తుమ్మ నాగమణి తీవ్రమైన మోకాలి నొప్పి, నడవడంలో తీవ్రస్థాయి ఇబ్బందులు, మోకాళ్ల జాయింట్లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. వీటివల్ల ఆమె పూర్తిగా మంచానికే అంకితమైన పరిస్థితి. విస్తృతమైన వైద్య పరీక్షలు, క్లినికల్ మూల్యాంకనం, మరియు రేడియాలజికల్ పరిశీలనల అనంతరం, ఆమెకు ఎండ్-స్టేజ్ ఆస్టియోఆర్థరైటిస్ ఉందని వైద్యులు నిర్ధారించారు. దీనికి తోడు ఆస్టియోపోరోసిస్, అంతకు ముందు చేసిన కుడి మోకాలిచిప్ప మార్పిడి (టీ కే ఆర్) ఆమె పరిస్థితిని మరింత దిగజార్చాయి.హైదరాబాద్ మలక్ పేట్, యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం నాయకత్వంలో జనవరి 25, 2025న రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స (టీ కే ఆర్) చేసింది. అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు, క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి చికిత్స (ఫిజియోథెరపీ) కారణంగా, తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యింది. ఆమె అతి తక్కువ సమయంలోనే తిరిగి చక్కగా నడవగలిగారు. కేవలం మూడు రోజుల్లో రోగి పూర్వ స్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారు. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు. నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్నఅద్భుతమైన విజయాలకు, అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460